# మనం



## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 16 - అక్టోబర్ - 2024 : పేజీలు 8


# వాల్మీకుల చిరకాల కోరిక తీర్చండి



### మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి

**రాయదుర్గం అక్టోబర్15 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో దశాబ్దాల కాలంగా ఎస్టీ పునరుద్ధరణ కోసం ఎదురుచూస్తున్న వాల్మీకి/బోయల కోరిక తీర్చాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులురాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబును కోరారు. మంగళవారం ఉదయం ఉండవల్లిలోని సి.ఎం. నివాసంలో మంత్రి లోకేష్ ను కలిసిన ఆయన

మిగతా 2లో

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



- ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలకే రూ 4,500కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం
- పల్లె పండుగతో ప్రగతి పరుగులు
- 57 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసిన రాష్ట్ర మంత్రి సవితమ్మ

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళుతుందని రాష్ట్ర మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిధిలోని పరిగి మండలంలో బీచిగానిపల్లి పంచాయితీ గొల్లపల్లి, బీచిగానిపల్లి, పాత్రగానిపల్లి ,వంగలపల్లి గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 57 లక్షల రూపాయులు నిధులతో సీసీ రోడ్లు, కల్వర్టు నిర్మాణానికి బీసీ సంక్షేమం మరియు చేనేత జౌళి శాఖామంత్రి ఎస్ సవితమ్మ మండల టిడిపి బిజేపీ జనసేన నాయు కులతో కలసి భూమి పూజ చేశారు.

**పరిగి అక్టోబర్ 15 మనంన్యూస్ :** ఈ సంద ర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని, గ్రామాల లోని ప్రజల మౌలిక వసతుల కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందనని, ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి వాటి పరిష్కా రానికి కృషి చేయడం జరుగుతుందని,గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర మంతటా ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలకే రూ 4,500 కోట్లతో 30 వేల పనులకు

మిగతా 2లో





# అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### జిల్లా ఎస్పీ పి.జగదీష్



**గుంతకల్లు అక్టోబర్ 15 మనంన్యూస్ :** గుంతకల్లు రూరల్, సర్కిల్ , ఒన్ టౌన్, టూటౌన్ పోలీసు స్టేషన్ లను మంగళవారం ఆకస్మికంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ తనిఖీ చేశారు.అనంతరం పోలీసు స్టేషన్లలోని లాకప్, రిసెప్షన్, జి.డి మరియు రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతీరోజు విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ వల్ల నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సాధ్యమన్నారు. ఇరానీ గ్యాంగులు,

మిగతా 2లో

# గ్రామాల్లో మళ్లీ కొత్త వెలుగులు

- పల్లెల్లో అభివృద్ధి పండుగ కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**పుట్లూరు/ గార్లదిన్నె అక్టోబర్ 15 మనం న్యూస్ :** పుట్లూరు మండలంలో పల్లె పండుగ వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని అరకటవేముల గ్రామంలో 10 లక్షల రూపాయల జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపట్టే పనులకు శిలా ఫలకంను ప్రారంభించి, సీసీ రోడ్ల నిర్మాణం కొరకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ భూమి పూజ చేశారు. ఆ తర్వాత గోకులం పథకం కింద లబ్దిదారుడు వెంకటరమణ చెందిన 3 సెంట్ల స్థలంలో షెడ్‌కి భూమి పూజ చేశారు,2024-25 సం.నికి గాను పప్పుశెనగ విత్తనాలును ఎమ్మెల్యే శ్రావణి శ్రీ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

# 48 గంటలలోపే అత్యాచార ఘటనలో నిందితులు అరెస్ట్



### రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం మంత్రి, డిజిపి ఆదేశాలతో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ చాలెంజ్‌గా కేసు చేదింపు...

:శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలం నల్లబొమ్మనపల్లి సమీపంలోని నిర్మాణంలో ఉన్న పేపర్ మిల్లులో వాచ్ మెన్‌గా పనిచేస్తున్న ఒక వ్యక్తి అతని భార్య , కోడలిపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టిన సంఘటనలో 48 గంటల లోపే నిందితులను పోలీసులు అరెస్టు చేశారని స్థానిక 2 టౌన్ పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఎస్పీ రత్న వివరాలు వెల్లడించారు.

**హిందూపురం టౌన్ అక్టోబర్ 15 మనంన్యూస్ :** మీడియా సమావేశంలో డిఎస్పి కెవి మహేష్ ,సిఐలు ఆంజనేయులు,అబ్దుల్ కరీం, జనార్ధన్, రాజగోపాల్ నాయుడు,ఎస్బి,ఎస్ఐ ప్రదీప్‌కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం మంత్రి,డిజిపి ఆదేశాలతో ఈ కేసును జిల్లా ఎస్పీ రత్న చాలెంజ్‌గా తీసుకొని స్వయంగా రంగంలోకి దిగారు. ఆధారాలు సేకరించడం తోపాటు సిసి ఫుటేజ్ ద్వారా నిందితుల ముఖ చిత్రాలను గుర్తించి 4 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి నలదిక్కుల గాలింపు చర్యలు చేపట్టారు.సాంకేతిక పరిజ్ఞానంతో అత్యాచారానికి ఒడిగట్టిన నిందితుల జాడ తెలుసుకొని 48 గంటలలోపే నిందితులను అరెస్టు చేసి ఈ సంచలన కేసుకు తెరదింపారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితుల నుండి ఒక మొబైల్ ఫోనురూ. 5200లు,రెండుమోటార్ బైకులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హిందూపురం త్యాగరాజ నగర్ కు చెందిన



మిగతా 2లో

# వాల్మీకుల చిరకాల కోరిక తీర్చండి

ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వాల్మీకి/బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అప్పట్లో ఈ సమస్యపై శాస్త్రీయ అధ్యయనం చేయించి,కేంద్రానికి సిఫారసు చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్.డి.ఏ ప్రభుత్వాలు కొలువు తీరిన నేపథ్యంలో మళ్లీ వాల్మీకుల్లో కొత్త ఆశలు చిగురించాయన్నారు. దశాబ్దాల బోయల కల నెర వేర్చడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కాలవ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 17న మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని ముందుగానే మంత్రి లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని కాలవ శ్రీనివాసులు బహుకరించారు.

# అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణ, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. మహిళల భద్రత చట్టాలు, సైబర్ క్రైం, డయల్ - 100, సీసీ కెమేరాల ప్రాముఖ్యతలపై అవగాహన చేయాలన్నారు. అనంతరంపోలీసు స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సాధక బాధకాలు విన్నారు. గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, సి.ఐలు మనోహర్, మస్తాన్, ప్రవీణ్ కుమార్ , ఎస్సై రాఘవేంద్రప్ప, పాల్గొన్నారు.

# గ్రామాల్లో మళ్లీ కొత్త వెలుగులు

ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వములో పల్లెల్లో అభివృద్ధి పండుగే లక్ష్యం గా పని చేస్తామని పేర్కొన్నారు. ప్రధాని మోడీ చేయూత తో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారాలతో గ్రామాల్లో ప్రగతికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలియజేసారు. వైసీపీ ప్రభుత్వం లో కుంటుపడిపోయిన వ్యవస్థ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి సరిచేసుకుంటు, మరోపక్క సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.



# 48 గంటలలోపే అత్యాచార ఘటనలో నిందితులు అరెస్ట్

ఎరికుల కావడి నాగేంద్ర(38) రెండో ముద్దాయి ఇదే ప్రాంతానికి చెందిన సాకే ప్రవీణ్ కుమార్( 20) మూడో ముద్దాయి పరారీలో ఉన్న లేపాక్షి మండలము కల్లూరు గ్రామానికి చెందిన చాకలి శ్రీనివాసులు(20) వీరితో పాటు ముగ్గురు మైనర్లను కూడా అదుపులో తీసుకోవడం జరిగింది. ముద్దాయులను హిందూపురం -పాలసముద్రం రోడ్డు ప్రక్కన గల బిట్ కాలేజీ వెనుక వైపున దంపింగ్ యార్డ్ నందు ఏ1 ,ఏ2 అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి ఒక మొబైల్ ఫోను రూ..5,200/- రెండు మోటార్ సైకిల్ ను స్వాదీనము చేసుకోవడం జరిగిం దని ఎస్పీ పేర్కొన్నారు.అరెస్టుకు క్రియాశీలకంగా పనిచేసిన సిబ్బందిని ఎస్పీ వి.రత్న ప్రత్యేకంగా అభినం దించడంతోపాటు క్యాష్ రివార్డ్స్ ను అందజేశారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

శ్రీకారం చుట్టినకూటమిప్రభుత్వం- రూ.4,500 కోట్ల నిధులతో చేపట్టబో తున్న 30 వేల పనులు 8 లక్షల కుటుంబాలకు 100 రోజుల పనులు- 3 వేల కి.మీ. మేర సిమెంట్ రోడ్ల నిర్మాణం ,500 కి.మీ. మేర బీటీ రోడ్ల నిర్మాణం,25వేలగోకులాలుఏర్పాటు10వేల ఎకరాల్లో నీటి సంరక్షణ ట్రెంచ్‌లు అనేక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని,. గత ప్రభుత్వం లో లాగా కాకుండా ఎక్కడైతే సమస్య ఉందో ఆ సమస్యను గుర్తించిన వెంటనే ఆ సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దశల వారీగా నెరవేరుస్తున్నామని,మహిళలకు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం, అభివృద్ధి సంక్షేమం రెండుకళ్లుగాపనిచేస్తుందని,ఎప్పటికప్పుడుప్రజాసమస్యలను పరిష్కరించడం లో కూటమి ప్రభుత్వం ముందుంటుందని మంత్రి సవితమ్మ తెలిపారు. అధికారులుస్థానికకూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ టి యస్ చేతన్

**పుట్టపర్తి అక్టోబర్ 15 మనంన్యూస్ :** జన సంరక్ష, పీఎంయస్‌బివై , పియంజెజెబి వై పథకా లను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని జిల్లా కలెక్టర్ టీ ఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పుట్టపర్తి కలెక్టర్ కార్యాల యంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూరు శాతం లక్ష్యంతో బ్యాంకర్లు ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగా హన కలిగించే క్రమంలో జిల్లాలోని 467 గ్రామ పంచాయితీలలో నేటి నుంచి జనవరి 15 , 2025 వరకు తగిన రీతిలో కార్యక్రమంలు నిర్వహిం చాలన్నారు. క్షేత్రస్థాయిలో ఈ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆయా గ్రామములో ఉన్న బ్యాంకుల్లో జనసం రక్షణ, ప్రధానమంత్రి ప్రమాద బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, పథకాలపై ప్రజలు అవగాహన పెంపొందిం చుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. డిఆర్‌డిఏ పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, పంచాయతీ అధికారి, ఎల్డిఎంలుసమన్వయంచేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం ఏ.వి.రమణకుమార్, డిఆర్‌డిఏపిడి, నరసయ్య, డిపిఓ సమత, పశు సంవర్ధకశాఖఅధికారిశుభదాస్ ,బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలకు కారణాలపై దృష్టిపెట్టండి

### జిల్లా ఎస్పీ పి.జగదీష్ – ఎస్పీ ఆదేశాలతో బ్లాక్ స్పాట్స్‌ను సందర్శించిన పోలీసు అధికారులు

**అనంతపురం అక్టోబర్ 15**
**మనం న్యూస్ ప్రతినిధి :**
జిల్లాలో బ్లాక్ స్పాట్స్ వద్ద జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై దృష్టి సారించాలని జిల్లా ఎస్.పి. జగదీష్ ఆదేశించారు.అంతేకాక ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం ఆయా పోలీసు అధికారులు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న బ్లాక్ స్పాట్లను సందర్శించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలకు గల ప్రధాన కారణాలను గుర్తించి, చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులు నివేదికలు అందజేస్తున్నారు. బ్లాక్‌స్పాట్స్‌వద్దప్రమాదాలనియంత్రణకు కారణాలు ఏమిటన్నవి ఆరా తీస్తున్నారు.బ్లాక్ స్పాట్స్ వద్ద ఇం జనీరింగ్ మార్పులు ఏమైనా చేపట్టాలా? లైటింగ్ కల్పించాలా? వాహనాల వేగాన్నినియంత్రిం చేం దుకుస్పీడ్‌బ్రేకర్స్‌వేయాలా?స్టాపర్స్‌ఏర్పాటు చెయ్యా లా? అన్నవి పరిశీలిస్తు న్నారు. ఎదురుగా వచ్చే వాహనాలుకనపడేవిధంగామొక్క లను తొలగిం చాలాలేక ఇంకేమైనా మార్పులు చేపట్టాలా వంటి వాటిగురించిప్రణాళికలు రూపొందిస్తు న్నారు. నివేదికలుసిద్ధం చేస్తున్నారు.అంతేకాక బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా రహదారికి ఇరు వైపులాకాషనరీబోర్డులనుఏర్పాటు చేసి, వాహన డ్రైవర్లుఆయాప్రాంతాల్లోమరింతఅప్రమత్తం గావ్య వహరించేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు.

# కనేకల్లుకు డిగ్రీ కళాశాల మంజూరు చేయండి : మంత్రి లోకేష్‌కు 'కాలవ' వినతి

**రాయదుర్గం అక్టోబర్ 15 మనంన్యూస్ :** అత్యంత వెనుకబడ్డ రాయదుర్గం నియోజకవర్గంలో విద్యావకాశాలను మెరుగుపరచడంలో భాగంగా కనేకల్లులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ను కోరారు. మంగళవారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. రాయదుర్గం పట్టణం తరువాత ఎక్కువ జనాభా నివసించే కనేకల్లులో డిగ్రీ కళాశాల ఏర్పాటు అవసరం ఎంతో ఉందన్నారు. ఇటీవలి సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈ ఏడాది ఏప్రిల్ 19న కనేకల్లులో పర్యటించారన్నారు. ఆ సందర్భంగా కనేకల్లుకు డిగ్రీ కళాశాలను మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. సాధ్యమైనంత త్వరగా డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని మంత్రి లోకేష్ ను కాలవ కోరారు.రాయదుర్గం పాలిటెక్నిక్ కళాశాలకు కొత్త కోర్సులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కాలవ మంత్రి లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. స్థానికంగా స్పాంజ్ ఐరన్ పరిశ్రమల్లో లభించే ఉపాధి అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులను ఆరంభించాల్సిన అవసరముందన్నారు. అలాగే కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో కోర్సులను ప్రవేశపెడితే స్థానిక యువతకు ఎంతో మేలు జరుగుతుందని కాలవ వివరించారు. రాయదుర్గం కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలో నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని కూడా కాలవ విజ్ఞప్తి చేశారు. కాంపౌండ్ గోడను నిర్మించాల్సి ఉందన్నాను.

# బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై కీలక సమావేశం

### – హాజరు కానున్న ఎనిమిది మంది బీసి మంత్రులు – రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**పెనుకొండ అక్టోబర్ 15 మనంన్యూస్ :**
బీసీలకు మేలు కలిగేలా సీఎం చంద్రబాబు నాయుడు మరో నిర్ణయం తీసుకోనున్నట్లు రాష్ట్ర బీసి సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్ సవిత తెలిపారు. బీసీ డిక్లరేషన్లో భాగంగా బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై ఎనిమిది మంది బీసీ మంత్రుల సమావేశం బుధవారం నిర్వహిం చనున్నట్లు మంత్రి వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం అయిదో బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్లోఈసమావేశంనిర్వహించనున్నట్లు మంగళ వారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీల రక్షణకు చట్టం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. బీసీ డిక్లరేషన్ లోనూ రాష్ట్ర ఐటీ,



మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కూడా హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా బుధవారం మధ్యాహ్నం అమరావతి రాష్ట్ర సచివాలయంలో ఎనిమిది మంది బీసీ మంత్రులు సమావేశమవుతున్నట్లుతనతో పాటు మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సత్య కుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్ధసారథి, సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనిత కూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నట్లు మంత్రి తెలిపారు.బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనపై ఈ సమావేశంలో చర్చిస్తామని, తీసుకున్న నిర్ణయాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమలయ్యేలా సీఎం చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి తెలిపారు.

# ఎద్దులపల్లి మాజీ ఎంపిటీసీ విజయకుమార్ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమం



**పామిడి అక్టోబర్ 15 మనంన్యూస్:**
స్థానిక మండల పరిధిలోని ఎద్దులపల్లె గ్రామాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి మండలం ఎద్దులపల్లీ గ్రామ పంచాయతీ నందు పల్లె పండుగ కార్యక్ర మం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా మరి మాజీ ఎంపీటీసీవిజయ కుమార్ మాట్లా డుతూముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రిపవన్‌కళ్యాణ్‌పల్లెలోఅభివృద్ధి పరచా లని ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా 4300 కోట్ల రూపాయలునిధులువెచ్చించి పల్లెలు బాగుపడాలని ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని కాబట్టి అం దరూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎద్దులపల్లి గ్రామాల్లోని పామిడి మండలంలోనీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



**బెళుగుప్ప అక్టోబర్ 15 మనంన్యూస్ :** మండల కేంద్రమైన బెళుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు భారత అణుశాస్త్ర పితామహుడు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని, ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలసి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కరెస్పాండంట్ మారెన్న, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు, ఇతర ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేద కుటుంబంలో జన్మించినప్పటికీ కృషి, పట్టుదల, లక్ష్యంతో ఏరోనాటికల్ ఇంజనీర్ గా పని చేస్తూ భారతదేశ అణు శాస్త్ర పితామహుడిగా దేశానికి ఎన్నో సేవలను అందించారని గుర్తు చేశారు. ఆకాశంలో పక్షులు ఏ విధంగా ఎగర గలుగుతాయో పరిశోధనలు చేసి,శాస్త్రవేత్తగాదేశప్రజలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయనకు విద్యార్థులు అంటే చాలా ఇష్టమని చివరికి ఆయన విద్యార్థులకు ఉపన్యాసం ఇస్తూ, ఊపిరి వదిలాడన్నారు. " కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి" అనే నినాదాన్ని విద్యార్థులకు సూచించాడన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదివి సైంటిస్ట్ గా ఎదిగి దేశానికి సేవలందించాలన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అందించిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం అత్యున్నత భారతరత్న అవార్డుతో గౌరవించిందన్నారు. కావున విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం పలువురు విద్యార్థులు కలం జీవిత విశేషాలను, దేశానికి చేసిన సేవలను గురించి చక్కగా మాట్లాడారు. వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మారెన్న, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, పాఠశాల డైరెక్టర్లు నాగ భూషణం,తిప్పయ్య, ఉపాధ్యాయ బృందం సంధ్య, భారతి, నాగవేణి, మమత,సుకన్య, శిరీష, మాల శ్రీ, యశ్విత, విద్యార్థులు పాల్గొన్నారు..

# నెల రోజుల్లో 3కోట్లతో అభివృద్ధి పనులు

పల్లె పండుగ వారోత్సవాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం అక్టోబర్ 15 మనంన్యూస్ ప్రతినిధి :** నెలరోజుల్లో రు. 3కోట్లతో అభివృద్ధి పనులు చేయనున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. మంగళవారం రాజీవ్ కాలనీ పంచాయితీలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన పాల్గొని సీ.సీ. రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల రోజుల్లో రు.3కోట్లతో అభివృద్ధి పనులు చేయనున్నామని అసలైన పల్లె పండుగ అంటే ఇదేనని పేర్కొన్నారు.రు.70లక్షలతో రాజీవ్ కాలనీ పంచాయతీలో రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.త్వరలో కోటి రూపాయలతో పనులు చేస్తామన్నారు.తమ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేయడం జరుగుతోందన్నారు. నియోజకవర్గంలో తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. కాగా దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం కూటమి నాయకులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి డిజైన్ ,కోడింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో జ్యూరీ రౌండుకు ఎంపిక.

– గోరంట్ల బాలుర ప్రభుత్వ పాఠశాల విద్యార్థి గంధం ధీరజ్...



**గోరంట్ల అక్టోబర్ 15 మనంన్యూస్ :** జాతీయస్థాయి డిజైన్ కోడింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో జ్యూరీ రౌండుకు గోరంట్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థి గంధంధీరజ్ ఎంపికైనట్టు విద్యార్థి ధీరజ్ తండ్రి నెట్ సెంటర్ నిర్వహ ణకుడు గంధం శ్రీధర్ తెలిపారు. ఈ సందర్బంగా గంధం శ్రీధర్ మాట్లా డుతూ ఆన్‌లైన్ నందు జాతీయ స్థాయిలో జరుగుతున్న నేషనల్ డిజైన్ కోడింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఐ సెట్ 360 ద్వారా గత 10 సంవత్సరాల నుండి నిర్వహించబడుతున్న భారతదేశపు అతిపెద్ద డిజైన్ మరియు కోడింగ్ ఛాంపియన్‌షిప్ ను యాప్ డిజైన్, గేమ్ డిజైన్, గ్రాఫిక్ డిజైన్ , 3డి డిజైన్, మూవీ మేకింగ్, వెబ్ డిజైన్, కోడింగ్ విభాగాల్లో నిర్వహిస్తారని,ఇందులో భారత దేశ విద్యార్థులతో పాటు సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని విద్యార్థులు కూడా పాల్గొంటారని,ఈ పోటీలు పూర్తిగా ఆన్లైన్ విధానం ద్వారానే జరుగుతాయి. ముందుగా నిర్వాహకులు ప్రకటించిన థీమ్ కు అనుగుణంగా ప్రాజెక్ట్ పూర్తి చేసి ఆన్లైన్ నందు పొందుపరచాలని, ఈ విధంగా ప్రాంతాల వారీగా వచ్చిన ప్రాజెక్టులను పరిశీలించి అత్యుత్తమైన ప్రాజెక్టులను ప్రాంతాల వారిగా తరువాతి దశ అయినా జ్యూరీ రౌండ్ కు ఎంపిక చేస్తారని, ఈ దశలో జాతీయ స్థాయిలో జరిగే ఫైనల్ కోసం అత్యుత్తమ ప్రాజెక్ట్ లను ఎంపికచేస్తారని,ఈ మధ్య విద్యార్థి ధీరజ్ తయారు చేసిన ప్రాజెక్ట్ ఈ జ్యూరీ రౌండ్ కు ఎంపిక య్యిందని,ఈ రౌండ్ నందు జ్యూరీ సభ్యులతో జూమ్ మీటింగ్ లో ఈ నెల 21 న జరిగే సమావేశంలో ధీరజ్ తయారుచేసిన ప్రాజెక్ట్ గురించి జ్యూరీ సభ్యులకు విద్యార్థి ధీరజ్ వివరించడం జరుగుతుందని ధీరజ్ తండ్రి గంధం శ్రీధర్ తెలిపారు.

# శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండండి

– ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పుట్టపర్తి డిఎస్పీ,పుట్టపర్తి రూరల్ పోలీసులు



**పుట్టపర్తి అక్టోబర్ 15 మనంన్యూస్ :** శాంతి భద్రతల విషయంలో అత్యంత కఠినంగా ఉండాలనిపుట్టపర్తి నియోజకవర్గ సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి సబ్ డివిజన్ డిఎస్పి విజయ్ కుమార్ రూరల్ ఎస్సై లింగన్నతో పాటు పోలీస్అధికారులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి నియోజకవర్గంలో శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని పుట్టపర్తి డిఎస్పీ విజయ కుమార్‌కు సూచించారు. జూదం , మట్కా, అక్రమ మద్యం , గంజాయి ,అక్రమ ఇసుక, అక్రమ రేషన్ ,అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్న ఎంతటి వారైనా ఉపేక్షించ వద్దని సూచించారు. ప్రశాంత నిలయంగా పేరు గాంచిన పుట్టపర్తి నియోజకవర్గాన్ని ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేలా పోలీస్ శాఖ రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలో ఫ్యాక్షన్ ,కక్ష్యలు,ముఠాలు,వర్గ కక్షలు కార్పణ్యాలు లేకుండా



చూడాలని ఎమ్మెల్యే పోలీస్ అధికారులకు సూచించారు. ప్రజలు ప్రశాంతంగా ఉండేలా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండి పనిచేయాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి డిఎస్పీ విజయ కుమార్ ,రూరల్ ఎస్ఐ లింగన్న లు మొక్కను బహుకరించి శాలువ కప్పి సన్మానించారు.

# అంగన్వాడీ ఉద్యోగుల ఇంటర్వ్యూలు వాయిదా...

**సింగనమల అక్టోబర్ 15 మనంన్యూస్ :** బుధవారం జరగవలసిన అంగన్వాడీ ఉద్యోగుల ఇంటర్వ్యూలు తుఫాను హెచ్చరికల నేపథ్యం. భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వాయిదా పడ్డట్టు ఐసిడిఎస్ సిడిపిఓ ఉమాశంకరమ్మతెలిపారు.సింగనమలప్రాజెక్టుపరిధిలోనిబుక్కరాయ సముద్రం. గార్లదిన్నెసింగనమల మండలాల అంగనవాడి ఉద్యోగుల ఇంటర్వ్యూలు తిరిగి ఈనెల(23-10-2024)వతేదీబుధవారంనిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

# శ్రీ కస్తూరి రంగ స్వామి దేవాలయం జీర్ణోదరణకు విరాళాలు

– శిరగం కుటుంబ సభ్యులు 50వేల 116 విరాళం

**గోరంట్ల అక్టోబర్ 15 మనంన్యూస్ :** గోరంట్ల మండలం వానవోలు గ్రామంలో అతి పురాతనమైన శ్రీ కస్తూరి రంగ స్వామి దేవాలయం జీర్ణోదరణ కోసం వానవోలు పంచాయతీ, గుంటిపల్లి గ్రామస్తులైన కీర్తిశేషులు శ్రీ శిరగం వెంకటరంగారెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి రామకృష్ణమ్మ వారి కుమారులు, కుటుంబ సభ్యులు తన వంతు సహాయంగా స్వామివారికి 50116. రూపాయలు విరాళన్ని ఆలయ పూజారి శ్రీధర్ కు ఆలయ కమిటీ సభ్యులకి అందజేశారు. అదేవిధంగా ఓడిసి మండలం బాబాసాహెబ్ పల్లి గ్రామస్తులైన సంగాలశ్రావణిప్రసన్నకుమార్‌దంపతులు తన వంతు సహాయం స్వామివారికి 10,116 రూపాయల విరాళం కమిటీ సభ్యులకి అందజేశారు. విరాళ దాతల ఇరు కుటుంబ సభ్యులకి శ్రీ కస్తూరి రంగనాథ స్వామి ఆశీర్వాదం ఉండాలని ఆలయ పూజారి కమిటీ సభ్యులు కోరుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు.



# పుట్టపర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా ఉద్యోగ అవకాశాలు

**పుట్టపర్తి అక్టోబర్ 15 మనంన్యూస్ :** పుట్టపర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్ కళాశాల యందు, టైటాన్ ఐ ప్లస్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించగా 15 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించినట్లు పుట్టపర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ నిర్వాహకుడు బొగ్గు సురేష్ తెలిపారు. ఈ సంస్థ నుండి 15 మంది విద్యార్థులకు మంగళవారం కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన అభ్యర్థుల ఎంపికలో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వీరికి నూరు శాతం జాబ్ ప్లేస్మెంట్ కల్పించినట్టు ఆయన తెలిపారు. మొట్ట మొదటిసారిగా పుట్టపర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఎంపిక కావడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 2024- 25, సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు కొరకు ఇంకా సమయం ఉందని ఆసక్తి కలిగిన వారు పుట్టపర్తి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ పందు సైనెన్స్ లో సంప్రదించాలని కోరారు. ఆసక్తి కలిగిన గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ క్రింది నంబర్లకు సంప్రదించ



వలసినదిగా మనవి 6302404132,8712774566, లేదా పుట్టపర్తి లోని అల్ట్రా విజన్ ఐ ఆస్పత్రి ,సత్యమ్మ గుడి వద్ద సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీస్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ సభ్యులు డాక్టర్ బొగ్గు సురేష్, మురళి ,జగన్మోహన్ రెడ్డి, డాక్టర్ ఉష, రామరాజు, అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ మహేష్,టైటాన్ఐప్లస్సంస్థసభ్యులురాజారెడ్డి ,మిథున్, తదితరులు పాల్గొన్నారు

# మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాన్ని జయప్రదం చేయండి

### జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం



**అనంతపురం అక్టోబర్ 15 మనం బ్యూరో :** ఆశ్వీయుజ శుద్ధ పౌర్ణమి నాడు రామాయణ సృష్టికర్త ఆది కవి మహర్షి వాల్మీకి జయంతి ని ఈనెల 17వ తేదీ గురువారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయి జయంత్యోత్సవం అనంతపురం నగరంలో నిర్వహించబోతున్నారు. అందులో భాగంగా అక్టోబర్ 17 ఉదయం 9 :30 లకు పాతూరు పవర్ ఆఫీస్ దగ్గర, మహర్షి వాల్మీకి విగ్రహం ఎదుట పుష్పాలంకరణ, పూజా కార్యక్రమం నిర్వహణ అనంతరం గుత్తి రోడ్డులోని బల్లా కన్వెన్షన్ హాలు నందు జయంతి వేడుక కార్యక్రమం నిర్వహించబడును. 2014 నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ప్రతి ఏడాది ఆశ్వీయుజ మాస శుద్ధ పౌర్ణమి నాడు మహర్షివాల్మీకి జయంతి రాష్ట్ర స్థాయి వేడుకగా జరపాలని నిర్ణయించడం జరిగింది. అదే పంథాలో నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ ఏడాది అనంతపురం నగరంలో నిర్వహించబోయే మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవ కార్యక్రమాలను దిగ్విజయం చేయాలనిఅనంతపురం జిల్లా వాల్మీకి/బోయ కులబంధువులందరూ విశేషంగా పాల్గొనాలని అలాగే మానవజాతికే మానవీయ విలువలను ఇనుమడింపజేసే రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలలో

# పల్లె పండుగలో ప్రధాని ఫోటో ఉండాలి

### జనసేన పార్టీ నేత మధుసూదన్ రెడ్డి



**ధర్మవరం అక్టోబర్ 15 మనంన్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ వారోత్స వాలు సందర్భంగా ఫ్లెక్సీలు వాల్ పెయింట్ సిటిజెన్ నాలెడ్జ్ బోర్డులపై తప్పనిసరిగా ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో ఉండాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తప్పనిసరిగా ప్రధాని, ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నం, పంచాయతీరాజ్, ఉపాధి హామీ పథకం లోగోలు ఉండేలా చూడాలన్నారు. సంబంధిత అధికారులు గమనించి పల్లె పండుగ కార్యక్రమాల్లో ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోలు ఏర్పాటు చేయాలన్నారు.

# అనంత ఇంచార్జి మంత్రిగా టి.జి.భరత్

### సత్యసాయి జిల్లాకు అనగాని సత్యప్రసాద్

**అనంతపురం అక్టోబర్ 15 మనం బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లోని అన్ని జిల్లాలకు ఇంచార్జి మంత్రులను నియమించింది. నలుగురు మంత్రులకు రెండేసి జిల్లాల చొప్పున ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా ఇంచార్జి మంత్రిగా కర్నూల్ కు చెందిన టి.జి.భరత్ ను నియమించారు. అనంతపురం జిల్లాకు చెందిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను నంద్యాల జిల్లా ఇంచార్జి గా నియమించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఇంచార్జి మంత్రిగా అనగాని సత్యప్రసాద్ ను నియమించారు. సత్యసాయి జిల్లా ధర్మవరంకు చెందిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను ఎన్.టి.ఆర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా నియమించారు. సత్యసాయి జిల్లా పెనుకొండకు చెందిన రాష్ట్ర పట్టు, చేనేత శాఖల మంత్రి ఎస్.సవితమ్మను వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఇంచార్జిగా నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి.

# నేడు ఎమ్మెల్యే పర్యటన వివరాలు




**గార్లదిన్నె అక్టోబర్ 15 మనంన్యూస్ :** పల్లె పండుగ పంచాయితీ వారోత్స వాలు కార్యక్రమానికి శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, నేడు మధ్యాహ్నం 3.00 గంటలకు గార్లదిన్నె మండలం ముంటిమడుగు గ్రామంలో "జాతీయ ఉపాధి హామీ పథకం" ("ఎన్ఆర్జిఎస్ వర్క్ ") క్రింద పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలుసి .సి రోడ్లు భూమి పూజ ప్రారంభోత్స కార్యక్రమానికి హాజరుకానున్నారు.

# పుట్టపర్తి నియోజకవర్గంలో 20 కోట్లతో అభివృద్ధి పనులు

### - ఎమ్మెల్యే.పల్లె సింధూర రెడ్డి





**పుట్టపర్తి అక్టోబర్ 15 మనంన్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా పుట్టపర్తి మండలంలో మూడు కోట్ల రూపాయలతో గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పండుగ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పుట్టపర్తి మండలం పరిధిలోని పెడబల్లి, వెంకట గారిపల్లి , జగరాజు పల్లి పంచాయతీల్లో రూ. కోటి 10 లక్షలతో మంజూరైన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేపల్లె సింధూర రెడ్డి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పండుగ వారోత్సవాలకు హాజరై య్యారు. పల్లె పండుగ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ,మాజీ మంత్రి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3000 ఉన్న పెన్షన్ను 4,000 పెంచి ఇంటి వద్దకే ఫించన్ అందిస్తోందని,రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులు కల్పన కోసం ప్రభుత్వం ముందడుగు వేస్తోందని, పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రూ.20 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. పెడబల్లి పంచాయతీలో 5 పనులకు రూ.81.50 లక్షలు ,బత్తలపల్లి లో 2 పనులకు రూ.12.25 లక్షలు,పైపల్లిలో2పనులకు రూ.9.25 లక్షలు, వెంకట గారి పల్లి లో 2 పనులకు రూ.11 లక్షలు ,జగరాజు పల్లి లో అభివృద్ధి పనులకు రూ.6.25 లక్షలు మంజురైనట్లు తెలిపారు. ఈ పంచాయతీల్లో సీసీ రోడ్లు , డ్రైనేజ్ కాలువ నిర్మాణ పనులు చేపట్టనట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,...గత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాల్లో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని వైసిపి నేతలను ప్రశ్నించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగాభావించిపనిచేస్తోందన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని, గ్రామాలకు పండుగ కళా వచ్చిందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పెడబల్లి ,సుబ్బరాయనపల్లి , వెంకటగారిపల్లి ,జగరాజుపల్లి లోఅనారోగ్యంతోబాధపడుతున్న పలు కుటుంబాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి బాధిత కుటుంబాలకు కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విజయకుమార్ ,టీడీపీ నాయకులు శ్రీరామ్ నాయక్ ,బోమ్మయ్య ,శ్రీరామ్ రెడ్డి , పుల్లప్ప , నాగరాజు ,మహేష్ , మురళి, కృష్ణారెడ్డి ,టీడీపీ జన సేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పల్లెలకు ప్రగతి కల



**సింగనమల అక్టోబర్ 15 మనంన్యూస్ :** సింగనమల మండల పరిధిలోని గుమ్మేపల్లిలో పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలలో పాల్గొన్న సర్పంచ్ దేగల లలితమ్మ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో మంగళవారం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ దేగల లలితమ్మఅనంతపురంతెలుగుదేశంపార్టీఅధికారప్రతినిధి రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి ఎంపీడీవో నిర్మల కుమారి ఏపీవో శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటి విద్యాశాఖమంత్రి నారా లోకేష్ సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశాను సారం గుమ్మేపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ దేగల లలితమ్మ దేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడిందని . ఇప్పుడు తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు. 'పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాల' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని. రాష్ట్ర వ్యాప్తంగా 13,324 గ్రామాల్లో ఒకేసారి పల్లె పండుగ వారోత్సవాలు అయ్యాయి. పల్లె పండుగలో భాగంగా దాదాపు రూ.4,500 కోట్ల వ్యయంతో 30 వేల పనులను చేపట్టింది ప్రభుత్వం.. 3 వేల కిలో మీటర్ల మేర సీసీ రోడ్లు, 500 కిలోమీటర్ల తారు రోడ్లు, వ్యవసాయ కుంటలు, పశువుల శాలలు, ఇంకుడు గుంతల నిర్మాణాల వంటి పనులు చేపట్టబోతోంది ఈ ఘనత కూటమి సర్కార్ కు దక్కుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి వెంకటలక్ష్మి ఉపాధి హామీ ఈసీ దామోదర్ తెలుగుదేశం నాయకులు దేగల శ్రీనివాసులు గుమ్మేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలిరెడ్డి దేగల శివయ్య శ్రీనివాసులు లక్ష్మయ్య గొంగటి ఓబిలేసు మల్లికార్జున కమ్మర నారాయణస్వామి బండి ఎర్రిస్వామి దేగల కిరణ్ జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యగూర పెద్దన్న ఓబుళపతి చాకలి బాలన్న వడ్డే నల్లప్పరంగనాయకులు నాగేంద్ర బెస్త సూర్యనారాయణ ఓబిలేసు రోశయ్య సచివాలయసెక్రెటరీ నీలావతి పంచాయతి సెక్రెటరీ నాగరాజు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ మోహన్ సచివాలయ సిబ్బంది అరుణ్ ఓబిరెడ్డి నవీన్ మహాలక్ష్మి తెలుగుదేశం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గొర్రెలు దొంగతనం కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్ట్



**ఓడి చెరువు అక్టోబర్ 15 మనంన్యూస్ :** ఓడి చెరువు మండలం మిట్టపల్లి గ్రామంలో గత శనివారం రాత్రి గొర్రెల రైతు రంగయ్య నాయుడు గొర్రెల మందనుంచిగొర్రెలనుఅపహరించిన నలుగురు ముద్దాయిలను మంగళవారం పోలీసులు అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరిచారు. నల్లమడ సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి గత శనివారం రాత్రి దసరా రోజు మిట్టపల్లికి చెందిన ఎం రంగయ్య నాయుడుకి చెందిన 10 గొర్రెలను దొంగలు అపహరించి వెళ్లారు గొర్రెలను అపహరించినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సై మల్లికార్జున రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు పై అధికారుల ఆదేశాల మేరకు ముద్దాయిల కోసం టీంను ఏర్పాటు చేయడం అయినది. ఉదయం ముద్దాయిల గురించి సమాచారం రావడంతో కదిరి హిందూపూర్ రోడ్డు మార్గంలో మల్లాపల్లి సమీపంలో పైన తెలిపిన ముద్దాలను పెద్దమనుషుల సమక్షంలో అరెస్ట్ చేయడం జరిగింది. వారి నుండి పది గొర్రెలను ఒక ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ముద్దాయిల నేపథ్యం బండి శశి కుమార్,పాలపర్తి వెంకటేశ్వర్లు ఇద్దరు బాపట్ల పట్టణంలో చిన్ననాటి స్నేహి తులు. బండి శశి కుమార్ మిట్టపల్లి చెందిన నాగులమ్మ పెద్ద కూతుర్ని పెళ్లి చేసుకుని ఇక్కడ ఉంటున్నాడు ఇతనీ ఫ్రెండు పాలపర్తి వెంకటేశ్వర్లు ఇక్కడికి వచ్చి ఇద్దరు మద్యానికి బానిసై దొంగతనం చేయాలని ఉద్దేశంతో మరియు నాగులమ్మ చిన్నల్లుడు కొనటిపాలరాజ్ చీరాల నుండి రెండు నెలల క్రితం ఇక్కడికి వచ్చి ఆటో ద్వారా జీవనం సాగించేవాడు. బండి శశి కుమార్ ,పాలపర్తి వెంకటేశ్వర్లు ,కొనటి పాలరాజ్,నాగులమ్మకొడుకువరప్రసాద్ అందరూ మద్యానికి బానిసైఆర్థిక పరిస్థితిసరిగాలేకపోవడంతోదొంగతనాలుచేయాలని నిర్ణయించు కొని మిట్టపల్లికి చెందినరంగయ్య నాయుడు గొర్ల నుండి పది గొర్రెలను తీసుకొని ఆటో లోవేసుకొనిఅమ్మడానికి వెళ్తుండగా వాన్ని పట్టుకుని అరెస్ట్ చేయడం జరిగింది . బండి శశికుమార్ పాలపర్తి వెంకటేశ్వర్ల పై బాపట్లలో ఇదివరకే కొన్ని దొంగతనం కేసులు నమోదు అయినయి. కావున మండలంలో ఎవరైనా గాని దొంగతనాలుపాల్పడినవారిపైకఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వర్షాల పట్ల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాం

### అప్రమత్తంగా ఉన్నాం - నగర మేయర్ మహమ్మద్ వసీం




**అనంతపురం అక్టోబర్ 15 మనంన్యూస్ ప్రతినిధి :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉన్నామని అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం సలీం పేర్కొన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పూడికతీత పనులను మంగళవారం మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నగరంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు . నగరంలోని వంకలు, కాలువలలో పూడికతీత పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తుండటంతో పాటు, వంక పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టారన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 08554 230234, 274765 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేస్తే తమ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఏదైనా సమస్య వస్తే 9849907388 వాట్సాప్ నంబర్ కు కూడా సమాచారం పంపవచ్చున్నారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కూడా నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ముందస్తు చర్యలపై పలు సూచనలు చేశారన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన పూడిక తీత పనులకు 12 జెసిబిలు, నాలుగు హిటాచీలు, 14 ట్రాక్టర్లు ఏర్పాటు చేసి పనులు చేపట్టారన్నారు. వర్షాల నేపథ్యంలో ఎక్కడ తాగునీరు కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టామన్నారు. పారి శుధ్య కార్మికులు నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించడం జరిగిందన్నారు. చెట్లు ఎక్కడైనా పడిపోతే వాటిని వెంటనే తొలగించేందుకు ట్రీ కట్టర్లను సిద్ధం చేశామన్నారు. నీరు నిలబడితే తేమ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి అందుబాటులో బ్లీచింగ్ పౌడర్ ను ఉంచామన్నారు. ఎక్కడైనా ఎక్కువ మోతాదులో నీరు నిలువ ఉంటే వాటర్ ఇండక్షన్ డీజిల్ మోటార్లను సిద్ధంగా ఉంచామన్నారు. వర్షాల వల్ల నీరు కొంత రంగు మారితే అందుకు సంబంధించిన క్లోరినేషన్ ప్రక్రియకు క్లోరిన్‌ని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, రహంతుల్లా, అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఈఈ రాధాకృష్ణ, షాకీర్ హుస్సేన్, డిఈ సుభాష్ చంద్రబోస్, వైసిపి నాయకులు చింతకుంట మధులతోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్యుల కొరతను తీర్చండి

### వైద్య శాఖా మంత్రి సత్యకుమార్‌కు కాలవ విజ్ఞప్తి



**రాయదుర్గం అక్టోబర్ 15 మనంన్యూస్ :** రాయదుర్గం పట్టణంలోని స్థానిక ప్రభుత్వాస్పత్రిలోవైద్యులు కొరత ఉన్నందున అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడలోని బి.జె.పి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఆస్పత్రి సమస్యలను ఆయనకు వివరించారు. గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు రాయదుర్గం ఆస్పత్రిని వంద పడకల సామర్థ్యానికి పెంచానని గుర్తు చేశారు. అప్పట్లోనే 22 డాక్టర్ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. తరువాతవైసిపిప్రభుత్వంరాయదుర్గం ఆస్పత్రిని పట్టించుకో లేదన్నారు. కేవలం 11 డాక్టర్ పోస్టులను మాత్రమే భర్తీ చేసిందన్నారు. తదనంతరకాలంలో ఒకరు సస్పెన్షన్ కు గురికాగా మరో ఆరుగురు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలపై సగటున రోజుకు 500 మంది ప్రజలు వస్తుంటారన్నారు. ప్రస్తుతం కేవలం నలుగురు డాక్టర్లు మాత్రమే మిగిలారన్నారు. దీంతో ఓ.పి.తో పాటు ఆస్పత్రిలో చికిత్స పొందే రోగులకు సేవలందించడానికిచాలాఇబ్బందికరంగామారిందన్నారు. అందువల్ల సాధ్యమైనంత త్వరగా తగినంతమంది డాక్టర్లను నియమించాలని మంత్రిని కోరారు.

# తక్కువ పెట్టుబడితో రైతుకు అధిక దిగుబడి



**పెనుకొండ అక్టోబర్ 15 మనంన్యూస్ :** మొక్కజొన్న సాగులో నవభారత్ సంస్థకు చెందిన రాజా విత్తనాలు వినియోగించడం ద్వార రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని ఆ కంపెనీ ఏఎస్ఎం (ఏరియా సేల్స్మేనేజర్) మల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దుద్దేబండ గ్రామంలో రైతు శ్రీనివాసులు సాగు చేసిన రాజ మొక్కజొన్న తోటలో రైతులతో అవగాహన కల్పించారు. రాజా విత్తనం వినియోగించడం వల్ల ఎకరం విస్తీర్ణంలో 35 క్వింటాళ్ల నుండి 40 క్వింటాళ్లు దిగుబడి వచ్చిందిని, ప్రస్తుతం ధరలతో పోల్చుకుంటే ఎకరానికి ఒక లక్ష రూపాయలు ఆదాయం వస్తుందని రైతు పేర్కొన్నారు. సోనాలిక ట్రేడర్స్ డిస్ట్రిబ్యూటర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. పెనుకొండ ప్రాంతానికి నవభారత్ రాజాసీడ్స్ మొక్కజొన్న చాలా అనువైన పంటగా ఒక్కసారి విత్తనాలు వేసుకున్న రైతులు మరీ మరీ విత్తనాన్ని అడుగుతున్నారని అధిక దిగుబడి సాధిస్తున్నారని మంచి దిగుబడి రావడం వలన రైతుల నష్టపోకుండా తక్కువ ఖర్చుతో తక్కువ రోగాలతో దిగుబడి బాగా వస్తుందని రైతులు ఆశాజనకంగా విత్తనం పట్ల మొగ్గు చూపుతున్నారని ఆయన తెలిపారు. గ్రామంలోని పలువురు రైతులు పాల్గొన్నారు.

# భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు అబ్దుల్ కలాం



**పెనుకొండ అక్టోబర్ 15 మనంన్యూస్ :** భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు అబ్దుల్ కలాం అని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. మంగళవారం పట్టణంలో అబ్దుల్ కలాం సామాజిక సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అబ్దుల్ కలాం నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలను అధిరోహించారని, దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరు పొందాలని ఆయన చేసిన బోధనలు భావితరాలకు మార్గదర్శకాలు అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ గోరంట్ల శ్రీనివాసులు, టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్, మండల కన్వీనర్ సిద్దయ్య, మాధవ నాయుడు, త్రివేంద్ర నాయుడు, అబ్దుల్ కలాం సామాజిక సేవ కమిటీ సభ్యులు కె శ్రీనివాసులు, జాఫర్ వలి, కురుబ నంజుండ, ఎం.ఎన్ మూర్తి, శమివుల్లా, రామాంజనేయులు, పాన్ భాష, ఎనుముల రామకృష్ణ, దాదు రవి, పాల్గొన్నారు.

# మడకశిర తెలుగుదేశం పార్టీ సీనియర్స్‌లు పార్టీ మారేందుకు రెడీ?

### - జనసేన పార్టీలోకి మాజీ ఎంపిపిలు జడ్పీటీసీలు

**మడకశిర, అక్టోబర్ 15,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గంలో టిడిపికి చెందిన పలువురు టిడిపి సీనియర్స్ నాయకులు పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. ఇటీవలే నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, బట్టి చూస్తుంటే నిజమే అనిపిస్తుంది. నియోజక వర్గంలోని మాజీ ఎంపిపిలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ పార్టీ నాయకులు టిడిపికి గుడ్ బై చెప్పి జనసేన పార్టీలోకి చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలతో పాటు పార్టీ సీనియర్ పలువురు ముఖ్య నాయకులు తొలుత జనసేనపార్టీ వ్యవ స్థాపక అధ్యక్షులు, రాష్ట్రఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ ను కలసి చర్చించి అనంతరం భారీ ఎత్తున మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయ కులు, కార్యకర్తలు రాష్ట్ర లేదా జిల్లా కేంద్రంలో వారు టిడిపిని వీడి జనసేన పార్టీలో చేరానున్నట్లు మడక శిరకు చెందిన ఓ మాజీ ఎంపీపీ ద్వారా తెల్సింది. ఒక వేళ ఇదే జరిగితే టీడీపీకి పెద్ద షాక్ కొట్టినట్లేనని రాజకీయ విశ్లేషకులు చర్చించుకోవడం విశేషం.

# ఆర్డిఓను కలిసిన టిడిపి నాయకులు...

**పుట్టపర్తి అక్టోబర్ 15 మనంన్యూస్ :** ఇటీవల బాధ్యతలు చేపట్టి పుట్టపర్తి ఆర్డిఓ కుమారి సువర్ణను తెలుగుదేశం నాయకులు మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి మండల కన్వీనర్ రామాంజనేయులు మాజీ పు డా చైర్మన్ కడియాల సుధాకర్ నాయుడు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ విభాగపు కార్యదర్శి మహమ్మద్ రఫీ, అంబులెన్స్ రమేష్ ఆమెకు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవోతో వారు మాట్లాడుతూ పుట్టపర్తికి ఎంతో మంది దేశ విదేశీయులు సత్యసాయి భక్తులు వస్తూ ఉంటారని, వారికి సౌకర్యాలు కల్పించడంలో రెవెన్యూ పరంగా సహకారం అందించడమే కాక, రాబోయే సత్యసాయి నూరవ జయంతిని నిర్వహించడానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. ముస్లిం మైనార్టీ స్మశాన వాటికకు పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో భూమిని కేటాయించాలని వారు కోరినట్లు తెలిపారు.



# ఘనంగా మాజీ ఎంపీపీ ప్రతాప్ నాయుడు జన్మదిన వేడుకలు...

**గుంతకల్లు అక్టోబర్ 15 మనంన్యూస్ :** టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ న్యాయవాది దాసరిప్రతాప్‌నాయుడుజన్మదినవేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం పట్టణంలోని తన కార్యాలయంలో టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలుమాట్లాడుతూఇలాంటిపుట్టినరోజులుమరెన్నోఘనంగాఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పల్లె పండగ కార్యక్రమం



**బెలుగుప్ప అక్టోబర్ 15 మనంన్యూస్:** మండలంలోని బెలుగుప్ప తగ్గుపర్తి గ్రామాలలో మంగళవారం పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ మహమ్మద్ రసూల్,ఎంపీడీవో టీ. లక్ష్మీనారాయణ, ఏపీఓ సూర్యప్రకాష్, పంచాయతీ సెక్రెటరీలు, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున నాయకులు రాధాకృష్ణ, వెంకట నాయుడు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు , కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప గ్రామానికి సిసి రోడ్లకు 30 లక్షలతో మరియు తగ్గుపర్తి గ్రామానికి 14 లక్షలతో సీసీ రోడ్లులకు, అలాగే 24 లక్షలతో హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లకు భూమి పూజ నిర్వహించారు అనంతరం అధికారులు, నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పల్లెపండగ వారోత్సవాలు 14వ తేదీ నుండి 20 తేది వరకు కార్యక్రమం నిర్వహిస్తుందని, పల్లెలను ప్రగతి బాటలో నడిపించేందుకు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని, భూమి పూజ చేసిన పనులన్నిటిని త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీల శంకర్, శివరంజని, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల సునీతమ్మ, శ్రీరామ్ లను కలిసిన జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ, ఈ.ఈ.లు





**ధర్మవరం అక్టోబర్ 15 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ నూతన ఎస్.ఈగా నియమింపబడిన సురేంద్ర, ఈ.ఈ శివరామ్ లు మంగళవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ లను అనంతపురం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా విద్యుత్ కొరత లేకుండా, 24 గంటలపాటు ప్రజలకు అందించేలా కృషి చేయాలని వారిని కోరారు.

## ఆలదపల్లి శివరంలలో పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు

– ఎంపిడిఓ రామారావు

**అమరాపురం, అక్టోబర్ 15,మనంన్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా చేయట్టిన పల్లెపండుగ, పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన మంగళవారం మండలంలోని ఆలదపల్లి, కె. శివరం పంచాయతీ కేంద్రాలలో పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎంపిడిఓ రామారావు తెలిపారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వార చేపట్టే సిసి రోడ్లు నిర్మాణం, తదితర అభివృద్ధి పనులకు భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదన్నారు. దీనిలో భాగంగానే గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణం, మట్టిరోడ్లు, జంగిల్ క్లియరన్స్ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామ సభలద్వారా గుర్తించిన పనులు సకాలంలో పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ స్వారక్క, సర్పంచులు గిరిజమ్మఈరన్న, మంజుళచిత్తయ్య, మాజీ సర్పంచ్ పాండురంగప్ప,మండల కన్వీనర్ గణేష్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, ఉపాధి హామీ పథకం జెఇ జగదీష్, ఎపిఒ జగదీష్,బి ఎఫ్ టి హనుమంతరాయప్ప,టెక్నీకల్ అసిస్టెంట్స్‌లు అరుణ్ హేంద్రి, మంజునాథ్,ఫీల్డ్ అసిస్టెంట్లు, మేటిలు,అధికార పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# అనంతలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం

బాలికలకు వ్యాసరచన పోటీలు – విజేతలకు నగదు బహుమతులతో పాటు ప్రశాంసా పత్రాలు అందజేసిన జె.సి. శివ నారాయణ శర్మ



**అనంతపురం. అక్టోబర్ 15 మనంన్యూస్ :** అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశా లలకు చెందిన విద్యార్థినిలకు వ్యాస రచన, వక్తృత్వపు, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా బాలికలు, యువతులు ఎదుర్కొంటున్న సమస్యలు,సాధించిన అభివృద్ధి, వారి హక్కులపై అవగాహన కల్పించడంలో భాగంగా జిల్లాలోని వివిధ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వపు, పెయింటింగ్,తదితర వాటిపై ఆసక్తి కలిగిన విద్యార్థులచే నగరంలోని సైన్స్ సెంటర్ లో పోటీలు నిర్వహించారు. మంగళవారం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలను గుర్తించి జిల్లా జాయింట్ కలెక్టర్‌శివనారాయణ్‌శర్మవారికి నగదు బహుమతులు,ప్రశంసాపత్రాలుఅందజేసారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఈ.బి. దేవి, ఐసిడిఎస్ పి.డి. డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ డిఇఓ హెచ్. శ్రీదేవి, సైన్స్ సెంటర్ అధికారి బాలమురళీకృష్ణలుపాల్గొని విజేతలను అభినందించారు. కార్యక్రమంలో రెడ్స్ సంస్థ ప్రతినిధి భానూజ, డెమో త్యాగరాజు,డిప్యూటీ హెచ్.ఈ.ఓ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలో గెలుపొందిన రాయదుర్గం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని డి.ఝాన్సీ, కురుగుంట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని కుముద, గుత్తి కె.జి.బి.వి.పాఠశాల ఎస్.రుక్సానా, వక్తృత్వపు పోటీలో గెలుపొందిన పెద్దవడుగూరు కె.జి.బి.విపాఠశాలవిద్యార్థినికె. జయశ్రీ, జి.రుషిత, హనకనహాల్ కేజీబీవీపి విద్యార్థిని గీత, జడ్పీహైస్కూల్ విద్యార్థి పి.గణేష్ పెయింటింగ్ పోటీలలో గెలుపొందడంజరిగింది. అదేవిదంగా గుత్తి కె.జి.బి.విస్కూల్ విద్యార్థిని పి.హాసిని, నార్పల ఎం.జె.పి ఏ.పి.బి.సి డబ్ల్యూ. ఆర్. ఎస్. పాఠశాల విద్యార్థిని జి.తేజశ్రీలుగెలుపొందారు. విజేతలునగదు బహుమతులతోపాటుప్రశంసా పత్రాలు అందుకున్నారు.

# వర్షంలో కూడా పొలం పిలుస్తోంది కార్యక్రమం



**మడకశిర, అక్టోబర్ 15,మనంన్యూస్:** మడకశిర మండల పరిధిలోని ఆమిదాలగొంది, ఎఆర్ రొప్పం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి వడ్డే తిమ్మప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో కంది, మొక్కజొన్న, పత్తి, పంటలలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగిందన్నారు. ఇక రెండు రోజులుగా భారీ వర్ష సూచన ఉంది కాబట్టి పంట కోతను రెండు రోజులు వాయిదా వేసుకోవాల్సినదిగా ఆయన తెలియజేసారు. అలాగే పంట కోసి పొలంలో పెట్టిన వాళ్ళు తడవకుండా టార్పాలిన్ కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతన్నలతో సమావేశమై ప్రభుత్వం అందిస్తున్న రాయితీ, తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ ఫీల్డ్ అసిస్టెంట్స్ లు వెంకటరామిరెడ్డి, అమర్నాథ్, రైతు సేవ కేంద్రం సిబ్బంది హిమబిందు, మమత, నటరాజ్ రైతులు పాల్గొన్నారు.



# పశువుల బీడులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన ఆర్‌సిపి నాయకులు

**ఆమడగూరు, అక్టోబర్ 15 మనంన్యూస్ :** మండలంలోని కసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని కంచనగారిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 453విస్తీర్ణం దాదాపు 15 ఎకరాల్లో పశువుల బీడు గత పూర్వకాలం నుంచి పశువులమేతకోసం ఉపయోగిస్తున్నారని అయితే కొంతమంది భూస్వాములు పశువుల బిడును ఆక్రమించుకున్నారని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామనాథ్ రెడ్డి కి రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ( ఆర్‌సిపి ) నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాయలసీమ క మ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మున్నా , రాష్ట్ర రైతు సంఘం నాయకులు రామచంద్ర లో మాట్లాడుతూ ఆమడగూరు మండలంలో పశువుల మేత కోసం ప్రభుత్వ భూములు పూర్వం నుంచి పశువుల మేత కోసం ఉన్నాయని అయితే కొంతమంది భూస్వాములు వాటిని దౌర్జనంగా ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని వాటిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిరుపేదలకు పంచాలని వారు డిమాండ్ చేశారు. స్వాధీనం చేసుకున్న పశువుల బిడులను హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములు కాపాడాలని వారు పేర్కొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ రామనాథ్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి పి నాయకులు రవి, సరస్వతి, వెంకట, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు

# ధర్మవరంలో మహిళలకు ఉచిత సివిల్స్ శిక్షణ

రాష్ట్ర మంత్రి సత్య కుమార్ చొరవతో లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ శిక్షణ కార్యక్రమం

**ధర్మవరం అక్టోబర్ 15 మనంన్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరంలో మహిళలకు ఉచిత సివిల్స్ శిక్షణ అందించనున్నట్లు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీకి చెందిన ప్రముఖ సివిల్స్ కోచింగ్ సంస్థ డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఈనెల 20న సంస్కృతి స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉచిత సివిల్స్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఢిల్లీలో ఎన్నో సంవత్సరాలుగా లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ నుండి ఎంతోమంది సివిల్స్ లో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గంలో కూడా డిగ్రీ పూర్తి చేసుకున్న యువతుల కోసం అన్ని వసతులతో కూడిన ఉచిత శిక్షణను అందించాలనే తపనతో లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ వారిని కోరడం జరిగిందన్నారు. ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం కోసం లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ వారు ముందుకు వచ్చారన్నారు. ధర్మవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 20 వ తేదీ ఉదయం 10 గంటలకు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఆశావాహులకు సివిల్స్ సర్వీసెస్ పరీక్షకు సంబంధించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులకు ఒక అర్హత పరీక్ష నిర్వహించి అందులో ఎంపికైన వారికి రెండు సంవత్సరాల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లుచెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సత్య కుమార్ యాదవ్‌తో పాటు లక్ష్మయ్య స్టడీ సర్కిల్ సంస్థ అధినేత డాక్టర్ లక్ష్మయ్య,ఈ శిక్షణ సంస్థలో చదివి ప్రస్తుతం కళ్యాణదుర్గం సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నవినూత్నలుహాజరవుతున్నారన్నారు. కావుననియోజకవర్గ పరిధిలోని డిగ్రీ పూర్తి చేసుకున్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం ధర్మవరంలోని మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది మల్లికార్జున 7998256789, నరేంద్ర 94904 42576 లను సంప్రదించాల్సిందిగా శ్రీనివాస రెడ్డి కోరారు.

# ఛత్రం ఆర్ అనంతపురంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు



**మడకశిర, అక్టోబర్ 15,మనంన్యూస్:** మడకశిర మండలం ఛత్రం, ఆర్ అనంతపురం పంచాయలలో రెండవ రోజైన మంగళవారం పల్లె పండుగ, పంచాయతీవారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీఓ సోనిబాయి తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ మాట్లా డుతూ మడకశిరశాసనసభ్యులు ఎంఎస్ రాజు, నియోజకవర్గంటిడిపి ఇంచార్జి తిప్పేస్వామి వారి ఆదేశాల మేరకు మడకశిర మండలం ఛత్రం గ్రామ పంచాయతీ సి,రంగాపురం ఆర్.అనంతపురంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు భాగంగా సిసి రోడ్లు నిర్మాణమునకు భూమిపూజ నిర్వహించడం జరిగిందన్నారు.ఎన్డిఎ ప్రభుత్వం అధికాంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అబివృద్ధికి పెద్ద పీటవేస్తున్న విషయం తెల్సిందేనన్నారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్లు, మట్టి రోడ్లు నిర్మాణమునకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రంగే గౌడు, క్లస్టర్ ఇంచార్జీలు కల్లుమర్రి నాగరాజు, నరేష్ కన్న,మాజీమండల కన్వీనర్ కురుబ రామాంజినేయులు, మాజీ సర్పంచ్ లోకేష్,నాయకులు శ్రీనివాలు, నాగేంద్ర, తదితరులు, సచివాలయం సిబ్బంది నాగన్న, నాగరాజు, అంబేద్కర్, రాధదేవి, టెక్నికల్ అసిస్టెంట్ తిప్పేస్వామి, ఎపిఓ శ్రీకాంత్ గౌడ్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతన్నల సాగు బడి.. పొలంబడి




**కణేకల్ అక్టోబర్ 15 మనంన్యూస్ :** రైతులు ఉత్తమ వ్యవసాయ పద్ధతులు పాటించి, తద్వారా నాణ్యమైన దిగుబడులు పొందేందుకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రతి మంగళ, బుధ వారాలలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు రాయదుర్గం ఏ డి ఏ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఇక విరాల్లోకి వెళితే మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కనేకల్ మండల వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ సంచాలకులు ( రాయదుర్గం ) అధ్యక్షతగా మంగళవారం పొలం బడి పిలుస్తోంది కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ రైతు సంక్షే మమే.. దేశ సంక్షేమం. ఆరుగాలం శ్రమించి పంటను పండించే రైతన్నకు సాగులు మెళకువులు, సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు, అలాగే ప్రస్తుతం భారీ వర్షాల కారణంగా పంట పొలాల్లో నీరు నిల్వ ఉండే సమ యంలో వాటిని ఇంత మోతాదులో ఉంచుకోవాలి, ఎలా పిచికారి చేయాలి ఇలా అనేక పద్ధతుల పై పలు అంశాలను రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం భారీ వర్ష సూచన ఉన్నది ఈ మేరకు రైతులు ఎవరు పంట కోతలు చేపట్టరాదన్నారు. అలాగే తీవ్ర తుఫాన్ కు పంట దెబ్బ తిన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై చిన్నంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో ఏక కాలంలో " కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

– జిల్లా ఎస్పీ ఆదేశాలతో సమస్యాత్మక గ్రామాలు, కాలనీలలో పోలీసుల తనిఖీలు



**అనంతపురం అక్టోబర్ 15 మనంన్యూస్ ప్రతినిధి :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు.సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు పాత నేరస్తులు, ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్లకు హెచ్చరికలు చేశారు.అక్రమ మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లోని పశువుల పాకలు, గడ్డి వాములు, తదితర ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.అనుమానితుల వివరాలను లోతుగా చెక్ చేశారు. ఆయా గ్రామాలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం గ్రామసభలు నిర్వహించి ప్రశాంతంగా జీవించాలని సూచనలు చేశారు.ఎలాంటిఅల్లర్లకువెళ్లకూడదన్నారు.మట్కా, పేకాట, తదితర అసాం ఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు.సమస్యలు సృష్టించినా, ప్రేరే పించినాకారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు.



# కళ్యాణదుర్గం మండలం సమస్యలపై కలెక్టర్‌కి వినతి

మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేశులు



**కళ్యాణదుర్గం రూరల్ అక్టోబర్ 15 మనంన్యూస్ :**
బ్రహ్మసముద్రం మండలం బుడిమేపల్లి వేపలపర్తి గ్రామాలలోపల్లెపండుగ కార్యక్రమం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్ర మానికిజిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ హాజరయ్యారు ఈ కార్యక్ర మానికి హాజరైన కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున పాపం పల్లి రామాంజనేయులు డీకే రామాంజ నేయులు మల్లీపల్లి నారాయణ కొల్లా పురప్ప రమేష్ బాబు అనిల్ చౌదరి తదితరులు కలెక్టర్ ని కలిసి ఏఏ గ్రామానికి బీటీ రోడ్లు అవసరం ఉన్నా యో ఏ గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నదో ఏ గ్రామంలో పింఛన్లు గృహాలు ఎక్కువగా అవసరం ఉన్నాయో ఏ గ్రామంలో చెరువులు తెగిపోయి నీరు వృథాగా పోతున్నాయో ఇటువంటి అవసరాలకు నిమిత్తం నిధులు మంజూరు చేయాలని అర్జీ రూపంలో ఇవ్వడం జరిగినది స్పందించిన కలెక్టర్ వెంటనే మీ ఎమ్మెల్యే సురేంద్ర బాబు తో మాట్లాడి అవసరమైన నిధులు విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది.

# ప్రజా సమస్యల పరిస్కార వేదిక కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేస్తాం

పల్లె పండుగకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్,ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

**కళ్యాణదుర్గం రూరల్ అక్టోబర్ 15 మనం న్యూస్ :**
అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం వేపలపర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుము ఒదుగా బ్రహ్మసముద్రం మండలం బుడిమేపల్లి గ్రామంలో సీసీ రోడ్లకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుభూమిపూజచేయడం జరిగింది వేపులపర్తి గ్రామానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్ఎమ్మెల్యేఅమిలినేని సురేంద్ర బాబు కు గ్రామస్థులు టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున హాజరైఘనస్వాగతంపలికారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గ్రామ సమస్యలు తెలుసుకుని పల్లెపండుగవాటినిఅధికారులదృష్టికి తీసుకెళ్లి వాటి ని పరిష్కరించుకోవడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు



# బిటి రహదారి నిర్మాణం కోసం భూమిపూజ



**లేపాక్షి అక్టోబర్ 15 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బిసలమానేపల్లి నుండి ఓబుళాపురం గ్రామం వరుకు మూడు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించదలచిన బిటి రహదారి నిర్మాణం కోసం మంగళవారం రోజున కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ నాగేంద్ర బాబు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప చేతుల మీద భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జయప్ప మాట్లాడుతూ పల్లెల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమం పల్లె పండుగ ఈ కార్యక్రమంతో గ్రామీణ పల్లెల రూపురేఖలు మారుతూ అభివృద్ధి దిశగా సాగడానికి అవకాశం ఉందని తెలిపారు. పల్లెలు అభివృద్ధి కోసం మంచి ఆలోచనతో ఒక పెద్ద కార్యక్రమాన్ని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి, ఇంఛార్జి ఏపీఓ మధుసూదన్ రెడ్డి,మాజీ ఎంపీపీ అనంద్ కుమార్, మాజీ సర్పంచ్ మాలక్క, అభి,అశ్వర్తనారాయణ, నాగేష్,ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందప్ప పాల్గొన్నారు.

# పప్పు శేనగ విత్తన పంపిణీ



**బొమ్మనహల్ అక్టోబర్ 15 మనంన్యూస్ :** మండల వ్యవసాయ అధికారి సాయికుమార్ ఆదేశాల మేరకు మంగళవారం పప్పు శెనగ విత్తన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని గోవిందవాడ, దర్గాహొన్నూరు, ఉంతకల్లు గ్రామాలలో పప్పు శెనగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్టువారు తెలిపారు. బొమ్మనహల్ మండలానికి 500 క్వింటాళు ప్రతిపాదించగా 270 మంది రైతులకు 300 క్వింటాలు పప్పు శెనగ విత్తన పంపిణీ చేయడం జరిగిందని ఏఓ సాయికుమార్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ఇప్పటివరకు 418 క్వింటాళ్లు పప్పు సెనగ విత్తనం కోసం 403 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లోతెదేపానాయకులుసోమనాథ గౌడ్, వన్నూర్ స్వామి, సుంకన్న, దేవేంద్రప్ప, గురురాజ్, సొంటి వన్నూర్ స్వామి, సచివాలయ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏ.పి.జె.అబ్దుల్ కలాం జయంతి

**డి.హీరేహాల్ అక్టోబర్ 15 మనంన్యూస్:** మండలం లోని కల్యం గ్రామం లోని బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు డాక్టర్ ఏ.పీ.జె. అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు అబ్దుల్ కలాం గారి విగ్రహానికి పూల మాలలు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ కలలు కనాలి వాటిని సాకారం చేసుకోండి అని పిలుపు నిచ్చి ఎంతోమంది యువతకు ప్రేరణ కలిగించిన మహనీయుడు భారత రక్షణ రంగాన్ని చూసి ప్రపంచ దేశాల వణుకు తున్నాయంటే దానికి మూల కారకులు అబ్దుల్ కలాం గారు అందుకే ఆయన్ని మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని కీర్తించారని కొనియాడారు.ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని మనం ముందుకు వెళ్ళాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పా ఒడెంట్ ఎం వన్నూర్ స్వామి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# నవంబర్ 1 నాటికి పిఏసిఎస్‌ల కంప్యూటర్రైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం,అక్టోబర్ 15 మనంన్యూస్ :** నవంబర్ 1 నాటికి పిఏసిఎస్‌ల కంప్యూటర్రైజేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు.మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్‌క్యాంప్‌కార్యాలయంనుండి పి.ఎస్.సి.ఎస్.ల కంప్యూటర్రైజేషన్ కు సంబంధించిన ప్రక్రియ పై డైలీ ప్రోగ్రెస్ రిపోర్ట్ డిటిసి పోర్టల్ లో డేటా అప్లోడ్ పై ఆర్డీవోలు,డి ఎల్ డి ఓలు, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న,డిసిఒ, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నవంబర్ ఒకటో తేదీ నాటికి అన్ని ఎస్.ఎస్.సి. ఎస్.లకంప్యూటర్రైజేషన్‌ప్రక్రియను పూర్తి చేయాలని, ఈ విషయంపై ప్రతిరోజు పురోగతి కనిపించాలని ఆదేశించారు. అధికారులంతా చిత్తశుద్ధితో కష్టపడి పనిచేయాలన్నారు. ప్రతి పీఏసీఎస్ లకు ఒక డిజిటల్ అసిస్టెంట్ ను, వీఆర్వో ను, పంచాయతీ సెక్రెటరీని నియమిం చాలన్నారు. ఈ విషయమై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రైమరీ అగ్రికల్చరల్‌కోపరేటివ్ సొసైటీలు కంప్యూటర్రైజేషన్‌ప్రక్రియలోసంబంధిత అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించరా దన్నారు. నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రతిరోజుడేటాఅప్లోడింగ్ ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిసిఒ అరుణ కుమారి, డిడిఓ ప్రభాకర్ రావు, ఈడీసీసీబీ చైర్ పర్సన్ సురేఖ రాణి,పాల్గొన్నారు.

# యర్రగుంటలో పల్లె పండుగ వారోత్సవాలు : సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన



**కణేకల్ అక్టోబర్ 15 మనంన్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలో రాయదుర్గం శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు, ఆ గ్రామ తెదేపా నాయకుడు, రాయదుర్గం మాజీ మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ వన్నారెడ్డి నేతృతంలో గ్రామ సర్పంచ్ వన్నూరమ్మ చేతుల మీదుగా మంగళవారం లాంఛనంగా సిమెంటు రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈఓఆర్‌డి చంద్రమౌళి, పంచా యతీ కార్యదర్శిగంగాధర్‌హాజరయ్యారు. ఈ సందర్భంగా వన్నారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పలు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందుల్లో ఉన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్రం, జిల్లా, గ్రామీణ ఇలా అనేకచోట్ల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని కొనియా డారు. రాష్ట్రం బాగుండాలన్న రాష్ట్ర ప్రజలు బాగుండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జగన్నాథ్, తిప్పారెడ్డి, వార్డ్ మెంబర్ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

### వైస్సార్సీపీ యువ నాయకుడు సురేష్ రెడ్డి



**గోరంట్ల అక్టోబర్ 15 మనంన్యూస్ :** గోరంట్ల మండలం పులేరు పంచాయతీమరెడ్డిపల్లిగ్రామంలో నిర్మాణదశలో ఆంజనేయ స్వామి గుడికి వైస్సార్సీపీ యువ నాయకుడు సురేష్ రెడ్డి 50వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. సురేష్‌రెడ్డితోపాటువారిచినాన్న నర్శిరెడ్డి మరెడ్డి పల్లి ప్రతాప్ సింగ్ ,వెంకటేష్ ఆంజనేయులు వెంకటేష్ , హరీష్, అనిల్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## విందు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

**గార్లదిన్నె అక్టోబర్15 మనంన్యూస్ :** మండలం పరిధి లో ని కమలాపురం కొట్టాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మోదుపల్లి గోవింద్ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ముంటిమడుగు కేశవరెడ్డి హాజరయ్యారు.



# గుత్తి పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**గుత్తి ,అక్టోబర్ 15 మనంన్యూస్:** గుత్తి మండలంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాలలో ప్రశాంతత కొనసాగేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ సూచించారు. మంగళవారం ఆయన గుత్తి పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు స్టేషన్లలోని లాకప్, రిసెప్షన్, జి.డి ,రికార్డులనిర్వహణను తనిఖీ చేశారు. క్రైం చార్టును పరిశీలించి ఎలాంటి నేరాలు నమోదవుతున్నాయి, వాటినియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. గుత్తి మండల పరిధిలోని ఫ్యాక్షన్/ సమస్యాత్మక గ్రామాలలో శాంతిభద్రతల గురించి చర్చించారు. సమస్యలు తలెత్తకుండా ముందస్తుచర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్, ఎక్సైజ్ కేసులను సమీక్షించారు. విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమర్ధ వంతమైన నేర నియంత్రణ, ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.రౌడీషీటర్ల కదలికలు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాల న్నారు. సైబర్ క్రైం, డయల్ - 100, సీసీ కెమేరాల ప్రాముఖ్యతలపై అవగాహన చేయాలన్నారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణ, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. అనంతరం పోలీసు స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సాధకబాధకాలు విన్నారు. జిల్లా ఎస్పీతో పాటు గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, గుత్తి సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్ బాబులు ఉన్నారు.

# ఘనంగా టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ జన్మదిన వేడుకలు



**అనంతపురం, అక్టోబర్ 15 మనంన్యూస్ :** అనంతపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివ యాదవ్ పుట్టినరోజు వేడుకలను అత్యంత వైభవంగా అట్టహాసంగా జిల్లా పార్టీకార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి అనంతపురం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ.. తన పుట్టినరోజుసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేష్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు వడ్డే సిమెంట్ పోలన్న లు ఆయన తో భారీ కేక్ ను కట్ చేయించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూతెలుగుదేశంపార్టీకి కొన్ని సంవత్సరాల నుంచి సుదీర్ఘంగా సేవలందించి, ఈ జిల్లా అధ్యక్షపదవి పొంది మొదటి పుట్టినరోజు వేడుకలు చేసుకుంటున్న వెంకట శివుడు యాదవ్‌కి.. ఆ దేవదేవుడిఆశీస్సులుఎల్లవేళలా ఉండాలని అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

# పూజనీయుడు అబ్దుల్ కలామ్

### - సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికే అందించాడు
### - జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ



**అనంతపురం, అక్టోబర్ 15 మనంన్యూస్ :** యావత్ ప్రపంచమే మెచ్చిన పూజనీయుడు ఏపీజే అబ్దుల్ కలామ్ అని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలం జయంతిని సంస్థ కార్యదర్శి రమఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ శాస్త్ర వేత్తగా రాష్ట్రపతి గా దేశానికి ఎనలేని సేవలు అందించిన అతని జీవితం అందరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మిస్సైల్ మ్యాన్ గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికిచాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ అబ్దుల్ కలామ్ అని చెప్పారు. కార్యక్రమంలోగ్రంథాలయసంస్థఉద్యోగులు, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## 25% రాయితీపై పప్పు శనగ పంపిణీ



**బొమ్మనహాల్ అక్టోబర్ 15 మనంన్యూస్ :** మండలానికి 500 క్వింటాల పప్పు శేనగ కేటాయించడం జరిగినది. ఈ మేరకు 418 క్వింటాలకు 403 మంది రైతులు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఇప్పటివరకు గోవిందవాడ, దర్గా హొన్నూర్, ఉంతకల్ గ్రామాలలో 270 మంది రైతులకు 300 క్వింటాల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో సాధారణ విస్తీర్ణం 1300 యాక్టర్లు పప్పు సెనగ సాగు అవుతోందని వారు తెలిపారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వై. కేసప్ప, ఆనంద్, తెలుగుదేశంనాయకులు,వ్యవసాయసిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి పాఠశాలలో హ్యుందాయ్ స్టీల్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ

**పెనుకొండ అక్టోబర్ 15 మనంన్యూస్ :** చంద్రగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం హ్యుందాయ్ స్టీల్ వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో సాంస్కృతికకార్యక్రమాలుఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హ్యుందాయ్ స్టీల్ మేనేజింగ్ డైరెక్టర్ జాయ్ మున్ కిమ్, హ్యుందాయ్ చీఫ్ ఫైనాన్స్ అధికారి హోసిల్లీ, కొరియన్ లీ వొంకి, వరల్డ్ విజన్ ఇండియా ఏడి గాడ్ విన్, సీనియర్ మేనేజర్ జస్టిస్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులులక్ష్మీనారాయణ రెడ్డి పోతిరెడ్డి,విశ్వనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హ్యుందాయ్‌వరల్డ్ విజన్ యాజమాన్యం గ్రామానికి కావలసిన పాఠశాల భవనం టాయిలెట్స్‌లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం విద్యార్థులకు కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించి భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు , ఉపాధ్యాయులు బాబయ్య విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

